


ఎల్ఐసీ ఏజెంట్ల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి గంగుల, హాజరైన ఏజెంట్లు

# కాంగ్రెస్ గెలిస్తే దోపిడే

- సంపదను దోచుకునేందుకు ఆంధ్రా నాయకుల కుట్ర
- కాంగ్రెస్, బీజేపీల ముసుగులో తెలంగాణలో అడ్డ
- ఆ పార్టీలతో తస్మాత్ జాగ్రత్త
- సమైక్య పాలనలో నగరానికి పైస ఇవ్వలే
- స్వపరిపాలనలో వేల కోట్లతో అభివృద్ధి
- కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్
- ఎల్ఐసీ ఏజెంట్ల ఆత్మీయ సమ్మేళనం

కార్పొరేషన్, నవంబర్ 3: బీజేపీ, కాంగ్రెస్ ముసుగులో ఆంధ్రా నాయకులు హైదరాబాద్‌లో అడ్డ వేసి తెలంగాణ సంపదను దోచుకుపోయేందుకు కుట్రలు పన్నుతున్నారని కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ విమర్శించారు. తెలంగాణను ఢిల్లీ చేతుల్లో పెడితే ఆగం అవుతామని, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ పచ్చగా ఉండాలంటే సీఎం కేసీఆర్ చేతుల్లోనే ఉంచాలన్నారు. సమైక్య పాలనలో నగరాభివృద్ధికి పైసా కూడా ఇవ్వలేదని, స్వపరిపాలనలో సీఎం కేసీఆర్ కరీంనగర్‌కు వేల కోట్ల నిధులు ఇచ్చారని గుర్తు చేశారు. దీంతో నగరంలో ఎటు చూసిన అభివృద్ధే కనబడుతుందన్నారు. ఇది ఇలాగే కొనసాగాలంటే బీఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకురావాలని అభ్యర్థించారు. శుక్రవారం స్థానిక గణేశ్‌నగర్‌లో ఎల్ఐసీ ఏజెంట్ల సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడారు. అనునిత్యం సమస్యలతో ఉండే గణేశ్‌నగర్ బైపాస్‌ను అందంగా తీర్చిదిద్దామన్నారు. మానేరు రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును ప్రపంచ స్థాయి ప్రమాణాలతో చేపడుతున్నామని, ఇది పూర్తి అయితే వేల మందికి ఉపాధి అవకాశాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికలు వచ్చాయని మళ్లీ బీజేపీ, కాంగ్రెస్ ఒక్క అవకాశం కోరుతూ వస్తున్నారని, వారి పట్ల తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 24 గంటల కరెంటు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని తెలిపారు. ప్రజలు మూడుసార్లు తనను గెలిపించారని, మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే వారి రుణం తీర్చుకునే తీరులోనే పని చేస్తానని తెలిపారు. రానున్న రోజుల్లో కరీంనగర్‌ను అద్భుత నగరంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ప్రజలు ఆలోచించి కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని గంగుల అభ్యర్థించారు. సమావేశంలో ఎల్ఐసీ ఏజెంట్ల సంఘం నాయకులు, ఏజెంట్లు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా

- పనిచేసే ప్రభుత్వాన్ని దీవించండి
- హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్
- అన్నిరంగాల్లో నియోజకవర్గ అభివృద్ధి
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్



సైదాపూర్ మండలం రాయికల్ తండాలో గిరిజనులతో కలిసి నృత్యం చేస్తున్న హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్

సైదాపూర్, అక్టోబర్ 3: తనను మరోసారి హుస్నాబాద్ ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. గతంలో రెండు సార్లు తనకు అవకాశమిస్తే హుస్నాబాద్‌ను ఎంతో అభివృద్ధి చేశానని చెప్పారు. ఈ సారి అవకాశమిస్తే మరింత ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ప్రజాసంక్షేమ పాలన అందిస్తున్న ప్రభుత్వానికే ప్రజలు పట్టం కట్టాలని కోరారు. సైదాపూర్ మండలంలోని రాయికల్,రాయికల్‌తండా, నల్లానితండా, ఘనపూర్‌తండా, ఘనపూర్, ఆకునూర్, గొల్లగూడెం, పెర్కపల్లి, శివరాంపల్లి, సర్వాయిపేట గ్రామాల్లో శుక్రవారం ఆయన ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయాగ్రామాల్లో డప్పుచప్పుళ్లు, నృత్యాలు, కోలాటాలతో ఘనం స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయాచోట్ల సతీశ్‌కుమార్ మాట్లాడారు. గడిచిన తొమ్మిదన్నరేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల వారికి న్యాయం జరిగిందన్నారు. రైతుల కోసం 24గంటల కరెంట్, సాగునీరు, రైతుబంధు, రైతుబీమాను అందిస్తున్నారని చెప్పారు. ప్రజాసంక్షేమ పాలన చేసిన ప్రభుత్వానికే ప్రజలు పట్టం కడుతారన్నారు. తెలంగాణను అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దిన సీఎం కేసీఆర్‌కు అండగా నిలువాలని కోరారు. మరోసారి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం తన పథకాల ద్వారా ప్రజలకు న్యాయం చేసిందన్నారు. కారుగుర్తుకు ఓటు వేసి సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి పట్టం కట్టాలన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ అభ్యర్థిగా వొడితల సతీశ్‌కుమార్‌ను గెలిపించాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా అందరికీ న్యాయం చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మన్ పేరాల గోపాలరావు, ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య, వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సతీశ్‌కుమార్‌ను గెలిపిద్దాం

సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించింది. మన రాష్ట్రం ఇవాళ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నది. అన్ని వర్గాలకు అండగా నిలుస్తున్న బీఆర్ఎస్ సర్కారుకు మనమంతా మద్దతునిద్దాం. కారుగుర్తుకు ఓటేసి సీఎం నాయకత్వాన్ని బలపరుద్దాం. వొడితల సతీశ్‌కుమార్‌ను మరోసారి భారీమెజార్టీతో గెలిపిద్దాం.

**- ఇనుగాల పెద్దిరెడ్డి, హుస్నాబాద్ బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి**

# ఎన్నికల విధులు సజావుగా నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీపీ

రాంనగర్, నవంబర్ 3: స్థానిక ప్రజలతో మాట్లాడి ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా విధులు నిర్వహించడానికి సహకరించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి కేంద్ర సాయుధ బలగాలకు సూచించారు. కరీంనగర్ కమిషనరేట్ ట్రైనింగ్ సెంటర్‌లో జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహించడానికి వచ్చిన కేంద్ర సాయుధ బలగాలతో శుక్రవారం సీపీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ప్రక్రియకు సమయం తక్కువగా ఉన్నందున రెట్టించిన ఉత్సాహంతో పని చేయాలని సూచించారు. జిల్లాలో ఉన్న సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తామన్నారు.

## మాట నిలబెట్టుకోకుంటే..
# మళ్లీ ఓటు అడుగను

- కడుపులో తలపెట్టి అడుగుతున్న.. ఒక్క అవకాశం ఇవ్వండి
- మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆరే
- ప్రజల సంక్షేమమే కేసీఆర్ ధ్యేయం
- హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి
- మా మద్దతు బీఆర్ఎస్‌కే
- ఏకగ్రీవ తీర్మానం చేసిన జూజునూరుపల్లి గ్రామస్తులు



మర్రిపెల్లిగూడెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి

కమలాపూర్, నవంబర్ 3: 'ఈటల రాజేందర్‌కు ఏడు సార్లు అవకాశం ఇచ్చిన అభివృద్ధి చేయలేదు... ఒక్క అవకాశం ఇస్తే ఇచ్చిన మాట ప్రకారం చెప్పింది చేస్తా.. మాట నిలబెట్టుకోకుంటే మళ్లీ ఓటు అడుగ.. మీ కడుపులో తలపెట్టి అడుగుతున్న .. ఒక్క అవకాశం ఇవ్వండి.. మీరు మెచ్చినట్లు అభివృద్ధి చేసి చూపిస్తాను' అని హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మర్రిపెల్లి, మర్రిపెల్లిగూడెం, జూజునూర్‌పల్లి, వంగపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టినట్లు చెప్పారు. రైతులకు 24గంటల కరెంటు, రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలు పెట్టి వ్యవసాయాన్ని పండుగ చేసిన గొప్ప వ్యక్తి కేసీఆర్ అన్నారు. తెలంగాణ వస్తే చీకటి అయిపోతుందని మాట్లాడిన సమైక్యాంధ్ర నాయకుల మాటలకు దీటుగా వెలుగుల తెలంగాణ చేశారని, అది మన కండ్ల ముందే కనబడుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో బీడు భూములను సస్యశ్యామలం చేసి దేశంలోనే అత్యధికంగా వరి ధాన్యం పండించే రాష్ట్రంగా తెలంగాణ ఎదిగిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో రుణమాఫీ చేయలేదని ఒక్క తెలంగాణలోనే ₹19వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. అనంతరం జూజునూరుపల్లిలో జరిగిన ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్‌కే ఓటు వేస్తామని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. మొట్టమొదట హుజూరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కే ఓటు వేస్తామని ఏకగ్రీవంగా తీర్మానం చేసిన గ్రామస్తులకు కౌశిక్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చందుపట్ల రజిత, ఇనుగాల కిరణ్మయి, పోడేటి కమల, ఎంపీటీసీ రామస్వామి, కరీంనగర్ జడ్పీవైస్‌చైర్‌పర్సన్ విజయ, నియోజకవర్గ ఇన్‌చార్జి పెద్దిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కదురు తిరుపతి, పరిపాటి రవిందర్, నకిర్త రాజు, నాయకులు ఇనుగాల విజయ్, ఏలిమి కుమారస్వామి, పోరండ్ల కృష్ణప్రసాద్, రాజు, సారయ్య, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లోకి చేరికల వెల్లువ

- మంత్రి గంగుల సమక్షంలో భారీగా రాక
- చింతకుంట, ఖాజీపూర్ నుంచి పెద్ద సంఖ్యలో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు
- అభివృద్ధి, సంక్షేమాన్ని చూసే వస్తున్నరు : మంత్రి గంగుల

కొత్తపల్లి/కార్పొరేషన్, నవంబర్ 3 : బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు వెల్లువెత్తుతున్నాయి. శుక్రవారం కొత్తపల్లి మండలంలోని చింతకుంట గ్రామం శాంతినగర్‌కు చెందిన 8వవార్డు సభ్యులు శ్రీకాంత్ నాయక్-సుజాతతో సహ బీజేపీ, కాంగ్రెస్‌కు చెందిన యువకులు, నగరంలోని 32, 10వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్, బీజేపీ యువ నాయకులు పెద్ద ఎత్తున మంత్రి గంగుల కమలాకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కొత్తపల్లి మండల బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు గుర్రాల జయప్రకాశ్ రెడ్డి, ఎంపీటీసీ తిరుపతి నాయక్‌ల ఆధ్వర్యంలో బీజేపీకి చెందిన బూస సందీప్, రాజు, రాచకొండ భూమేశ్, సయ్యద్ రఫిక్, వజీర్, రుద్రాక్ష సాయి, వనపర్తి రాజు, శంకర్ తరాల, బొంగాని సాయిగౌడ్, ఆకుల మధు, శేఖర్, బొల్లవేణి దిలీప్, కుంభం క్రాంతి, జిట్టవేణి గణేశ్, జిట్టవేణి చిరంజీవి, ఈశ్వర్, మోహన్, చిరంజీవి, శ్రీధర్, జిట్టవేణి రాకేశ్ బీఆర్ఎస్‌లో చేరారు. అలాగే బీఆర్ఎస్, మంత్రి గంగుల కమలాకర్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై ఖాజీపూర్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు పురుషోత్తం శ్రీనివాస్‌గౌడ్‌తోపాటు మరో 30 మంది యువకులు తమ గ్రామానికి వచ్చిన మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. మూడోసారి అధికారంలోకి వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే అనే విశ్వాసంతోనే యువకులు వస్తున్నారని, వారికి పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో 32, 10వ డివిజన్‌కు చెందిన రవి, సోమారపు సందీప్, ప్రవీణ్, కర్రె సంపత్, కె.కిరణ్, మామిడిపల్లి ప్రవీణ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో నగర బీఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ కార్పొరేటర్ నలువాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



నగరంలోని 32, 10వ డివిజన్‌కు చెందిన బీజేపీ, కాంగ్రెస్ యువత బీఆర్ఎస్‌లో చేరిన అనంతరం నాయకులతో మంత్రి గంగుల